## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్



ఎర్రుపాలెం డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: ఆదివారం ఎర్రుపాలెం మండలం లోని కొత్తపాలెం గ్రామంలో కోటపాటి పాండురంగారావు కుమారుడు ఉదయ్, గాయత్రి లను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, బండారు నరసింహారావు,తల్లపురెడ్డి నాగిరెడ్డి, సర్పంచ్ మారాబత్తుల మోహన్ రావు, మాజీ సర్పంచ్ వాసంశెట్టి కోటేశ్వరరావు, ఇస్మాయిల్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు సీన్ అర్థమైంది..

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ నుంచి ఆయన కంటిన్యూగా జనంలో ఏదొక కార్యక్రమం పేరుతో తిరుగుతూనే ఉన్నారు. హుజూరాబాద్‌లో ఓడిపోయాక మరింతగా జనంలోకి రావడం మొదలుపెట్టారు. అలాగే బీజేపీ టార్గెట్‌గా రాజకీయ విమర్శలు కూడా స్టార్ట్ చేశారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో త్వరలోనే కేసీఆర్ జిల్లాల పర్యటనకు వెళ్లడానికి రెడీ అవుతున్నారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పేరుతో ఆయన జిల్లాల్లో ప్రజల మధ్యలోకి రానున్నారు. ఈ క్రమంలోనే వనపర్తి, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, వికారాబాద్, జనగాం జిల్లాల్లో అతి త్వరలోనే పర్యటించి భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారని తెలుస్తోంది. అంటే ఎన్నికల వరకు కేసీఆర్ జనంలోనే ఉండనున్నారని తెలుస్తోంది.

## బ్యాంకులు కీలక పాత్ర:మోదీ

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని ప్రధాని వెల్లడించారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కేంద్ర రాష్ట్రాల సహకార బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్సడ్, కరంట్, రికరింగ్ డిపాజిట్లకు ఈ ఇన్సురెన్స్ పథకం వర్తించనుంది. బ్యాంకు డిపాజిట్ బీమా కవరేజీని పెంచాలని తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరేవాడినని, కానీ ఫలితం లేకపోయిందని, ఆ పని చేయడం కోసమే తనను ప్రజలు ప్రధాన మంత్రిని చేశారని నరేంద్ర మోదీ అన్నారు. బ్యాంక్ డిపాజిట్లపై ఇన్సూరెన్స్ కవరేజీ రూ. 1లక్ష నుంచి రూ. 5లక్షలకు పెంచామని, దీని వల్ల ఒకవేళ బ్యాంకులు దివాలా తీసినా లేదా నష్టాల్లో నడుస్తున్నా డిపాజిటర్ల సొమ్ములో రూ. 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భద్రత ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. ఆర్‌బీఐ మారటోరియం విధించిన మరికొన్ని బ్యాంకుల ఖాతాదారులకు కూడా త్వరలో బీమా సొమ్ము అందనుందన్నారు. దేశ పురోగతిలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో బ్యాంకులను రక్షించుకోవాలంటే.. ఖాతాదారుల సొమ్ముకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు.

## హిందుత్వవాదులకు అధికారమే ముఖ్యం: రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

అలా చేసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. సోనియా గాంధీ, ప్రియాంకా వాద్రా సమక్షంలో రాహుల్ గాంధీ చేసిన, హిందూ, హిదుత్వవాది వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోనే కాదు, కాంగ్రెస్సేతర లౌకికవాద పార్టీలలో కూడా చర్చకు తెర తీశాయి. ఒక విధంగా వివాదంగా మారాయి. అంతేకాదు, ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మరో సంచలన వ్యాఖ్య కూడా చేశారు. ప్రస్తుతం దేశం రాజకీయాలు హిందువులు. హిందుత్వవాదుల మధ్య పోటీగా సాగుతున్నాయని అన్నారు. అలాగే రాహుల్ గాంధీ తనను తాను గాంధీతో పోల్చుకున్నారు. బీజేపీని, మోడీని గాడ్సేతో పోల్చారు. భారతీయ జనతా పార్టీ లక్ష్యంగానే రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. హిందుత్వవాదులకు అధికారమే ముఖ్యమని, 2014 నుంచి వారు అధికారంలో ఉన్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. అందులో సందేహం లేదు. తప్పు కూడా లేదు. అలాగే, హిందుత్వవాదులను అధికారం నుంచి దింపేసి, హిందువులను తీసుకురావాలని పిలుపు నిచ్చారు. హిందుత్వవాదులు అధికారం కోసమే తమ జీవితాంతం ఆరాటపడతారు. వారికి అధికారం కన్నా ఏదీ ఎక్కువ కాదు. దాని కోసం ఏదైనా చేస్తారు అన్నారు. ఈ దేశం హిందువులది, హిందుత్వవాదులది కాదు, అంటూ రాహుల్ గాంధీ బీజేపీ లక్ష్యంగా అస్త్రాలను సంధించారు. అయన దృష్టిలో హిందుత్వ వాదులు అంటే బీజేపీనే కాబట్టి కబాటి అది కూడా తప్పు పట్టలేము. అయితే, రాహుల గాంధీ మాటల్లో వచ్చిన మార్పు దేనికి సంకేతం? లౌకికవాదానికి కాంగ్రెస్ పార్టీ తిలోదకాలు ఇచ్చిందా? ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ అడుగులో అడుగేసి నడుస్తున్నారా? సాఫ్ట్ హిదుత్వ పంథాలోకి అడుగులు వేస్తున్నారా? ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఇదే చర్చ జరుగుతోంది.

## చెన్నైకు సీఎం కేసీఆర్

హైదరాబాద్: సీఎం కేసీఆర్ సోమవారం చెన్నై వెళ్లనున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఉదయం 11 గంటలకు విమానంలో బయలుదేరి చెన్నై వెళ్తారు. అక్కడికి వెళ్లిన తర్వాత రంగనాథస్వామి ఆలయంలో కేసీఆర్ కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు చేయనున్నారు. తిరుగు పయనంలో సీఎం స్టాలిన్‌ను కలవనున్నారు. యాదాద్రి ఆలయ ప్రారంభోత్సవానికి స్టాలిన్‌ను ఆహ్వానించనున్నారు.

### పరభాషా వ్యామోహం...

## కరోనా కంటే ప్రమాదకరం: వెంకయ్యనాయుడు

(మొదటి పేజీ తరువాయి)

విశ్వవిద్యాలయం ప్రారంభించడానికి చొరవ తీసుకొన్న కీర్తి శేషులు ఎన్టీఆర్ తెలుగు తనానిని ఒక శాశ్వత చిరునామాగా నిలిచారని గుర్తు చేశారు. తెలుగు ప్రజల కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగు భాషను, సంస్కృతిని అభిమానించడమే కాకుండా సీఎం అయ్యాక సాహిత్యని, సంస్కృతి కళలను పరిరక్షిచుకోవాలనే సంకల్పంతో అయన చేపట్టిన కార్యక్రమాలు మరువలేనివి అన్నారు. మన మాతృభాష, సంస్కృతిని కాపాడుకోవాలనే సంకల్పాన్ని ముందు తరాలకు అదించే బాధ్యత తెలుగు విశవిద్యాలయంపై ఉందన్నారు. ప్రతీ రాష్టంలో పరిపాలన భాషగా రాష్ట్ర బాషా ఉండాలన్నారు. కేసీఆర్ మాతృబాషాభీమనని.. తెలుగు విశ్వవిద్యాలయానికి 100 ఎకరాలు కేటాయించడం సంతోషమన్నారు. బాషా సంస్కృతితో పాటు కలలు, హస్త కళలను ప్రోత్సాహించాలన్నారు. అగ్లం నేర్చుకోవాలి కానీ.. అమ్మ బాషను మరవద్దని చెప్పారు. మాతృ బాషా, మాతృ భూమిని గౌరవించాలని తెలిపిన ఆయన.. బాషా గొప్పతనం తెలువాలంటే.. మన బాషా సాహిత్యలు ఇతర భాషలో ఆణువదించబడాలన్నారు. మాతృ భాషలో చదువుకున్న బహుబాషా పీవీ నర్సింహారావు దేశ ప్రధాని అయ్యారు. రైతు బిడ్డ అయినా నేను ఉప రాష్ట్రపతి అయ్యానని చెప్పారు. ఫిలిట్రేషన్ అనేది రాభోయే తరాలకు ఇన్స్పిరేషన్ అని .. కోవిడ్ ప్రజలకు జీవన విధానం నేర్పించిందన్నారు. ప్రకృతిని ప్రేమించమందని..ఎన్ని కొత్త వంటలు వచ్చినా మన పాత వంటలో ఉండే రూచే వేరని తెలుగు సాంప్రదాయాన్ని చెప్పుకొచ్చారు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు.

## తెలంగాణాభివృద్ధిలో ఎన్నారైల పాత్ర విస్మరించలేనిది : మంత్రి దయాకర్‌రావు

అలాంటి బిడ్డలకు సీఎం కేసీఆర్ అనేక అవకాశాలు కల్పించారని మంత్రి తెలిపారు. తెలంగాణ సమస్యలను చర్చించడానికి అమెరికాలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరంను స్థాపించడం గొప్ప ప్రయత్నం అన్నారు. టీడీఎఫ్ తెలంగాణ గతం, వర్తమానం, భవిష్యత్ గురించి ఆలోచిస్తున్నదన్నారు. ఇక్కడ తెలంగాణలో జాతీయ స్థాయి లీడర్ షిప్ కాన్ఫరెన్స్ నిర్వహించడం సంతోషం ఉంటూ నిర్వాహకులను అభినందించారు. టీడీఎఫ్ 2008 నుంచి తెలంగాణలో ప్రవాసీ తెలంగాణ నిర్వహిస్తోందని, రాష్ట్ర ఏర్పాటుపై తెలంగాణ ఎన్నారైల అభిప్రాయాలను తెలియజేస్తూ శ్రీకృష్ణ కమిటీకి నివేదికను సమర్పించిన గొప్ప చరిత్ర మీది అంటూ ప్రశంసించారు. కరోనా సమయంలో తెలంగాణలో వైద్య సహాయక చర్యలను అందించారని, రాష్ట్రంలో ఆశ వర్కర్లకు కరోనా రిలీఫ్ కిట్లతో పాటు 50 కంటే ఎక్కువ ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లను అందించడానికి విస్తృత చర్యలు తీసుకున్నారన్నారు.

సేవలు అభినందనీయం

గ్రామీణ తెలంగాణ రైతాంగానికి సుస్థిర వ్యవసాయం, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలపై అవగాహన కల్పించారని, మోడల్ వ్యవసాయ ప్రాజెక్ట్, పరిశోధనలు కోసం అదే పనిగా పనిచేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. మన తెలంగాణ సైన్స్ ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాసు రూములు, ఫిల్టర్ వాటర్ ప్లాంట్లు అందించడం ద్వారా గ్రామీణ పాఠశాలల్లో బోధన నాణ్యతను మెరుగుపరచడానికి ఎన్నారైలు చేస్తున్న కృషి అనన్య సామాన్యమన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసిన ఈ ప్రాజెక్ట్‌ను తెలంగాణ రాష్ట్రం అంతతా విస్తరించి అమలు చేయాలని ఆశిస్తున్నాను. ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్ షిప్స్‌ను ఇవ్వడం ద్వారా వారిలో ఆత్మస్థయిర్యం పెంపొందుతుందన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు, పిల్లల ఆకలి నివారణ, అనాథలకు సహాయం చేయడం హర్షించదగ్గ విషయమని, అందరినీ పేరుపేరున అభినందిస్తున్నానన్నారు.

చరిత్రలో నిలిచేలా సీఎం కేసీఆర్ పథకాలు

సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయే పథకాలను రూపొందించారని, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కేసీఆర్ కిట్లు, దళిత బంధు, ఇలా చెప్పుకుంటూపోతే లెక్కనేనన్ని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపు మన రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నదన్నారు. అభివృద్ధికి మీ తోడ్పాటు అవసరమని, తెలంగాణ బిడ్డలుగా మీ సొంత ఊర్లను దత్తత తీసుకోవాలని సూచించారు. విద్య, వైద్యరంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పడాలన్నారు. మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి కన్న తల్లి, సొంత ఊరి రుణం తీర్చుకోవాలంటూ ఎన్నారైలకు మంత్రి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సభా అధ్యక్షులు కవిత చల్ల, టీడీఎఫ్-యూఎస్ఏ అధ్యక్షురాలు ప్రీతి చల్లా, వైస్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్, ప్రతినిధులు, పలువురు ప్రవాస భారతీయులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి అధ్వర్యంలో భారత ఆర్మీ చీఫ్ స్వర్గీయ బిపిన్ రావత్ మరియు సాయి తేజలకు ఘననివాళులు



మధిర, డిసెంబర్ 8 వ తేదీన తమిళనాడు రాష్ట్రం నందు హెలికాప్టర్ ప్రమాదంలో అకాల మరణం చెందిన మన భారత ఆర్మీ చీఫ్, త్రివిధ దళాల అధిపతి భయమంటే తెలియని అలుపెరగని సైనికుడు స్వర్గీయ బిపిన్ లక్ష్మణ్ సింగ్ రావత్ గారికి మరియు చిత్తూరు వాసి సాయితేజ 13 మంది సాయుధ జవాన్లకు మధిర సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు గారి అధ్వర్యంలో కొవ్వొత్తులతో మధిర మెయిన్ రోడ్డు (వేప చెట్టు) నుండి రైల్వేగేట్ తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ ర్యాలీలో మాట్లాడిన వక్తలు రంగస్థలం కళాకారులు శ్రీ పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు శ్రీ ఇరుకుల్ల లక్ష్మీ నరసింహారావు గారు, రామభక్త సీతయ్య కళా పరిషత్ అధ్యక్షుడు భాబ్ల గారు, వరిష్ఠ నాగరిక సేవా సంఘ అధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరావు, ఆర్య వైశ్య సంక్షేమ శాఖ అధ్యక్షుడు మహంకాళి వెంకట శ్రీనివాసరావు,15 వ వార్డు కౌన్సిలర్ కోన ధని కుమార్ చావా వేణు, (దెందుకూరు),భారత దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని అన్నారు. భారత సైన్యానికి, భారత దేశానికి చేసిన సేవలు యనలేనివని కొనియాడారు. శ్రతు దేశాలకు వెన్నులో వణుకు పుట్టేలా చేసి మన దేశ కీర్తి ప్రతిష్టలను నలుమూలలా వ్యాపింపచేసారని, మంచి వ్యూహకర్త శత్రు దేశాలకు వణుకు పుట్టించిన అధికారిగా పేరు పొందిన వ్యక్తిగా త్రివిధ దళాలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం భారతదేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిడి శ్రీనివాసరావు మిరియాల కాశీ విశ్వేశ్వర రావు చారుగుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి యర్రా లక్ష్మణ్, షేక్ జాంగిర్, భూమి ఫౌండేషన్ సభ్యులు చుంచు తరుణ్, ఎండి నూరుద్దీన్, వీరమాచినేని అశోక్, చిలువేరు కుమార్, చల్లా సత్యనారాయణ మధిర మండల ఆర్యవైశ్య అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు కురువెళ్ళ కృష్ణ, కొల్ల శ్రీనివాస రావు, ఇరుకుళ్ళ రాధాకృష్ణ, వేములపల్లి విశ్వనాధం, దూపుగుంట్ల లక్ష్మీనారాయణ దొడ్డా మురళి, దొడ్డా శ్రీను, వట్టి కొంద నాగేశ్వరావు మహంకాళి రామకృష్ణ తిలక్, నంబూరి రాము, దాచేపల్లి రాము దోస పాటి వెంకట నాగ సోమేశ్వర రావు గార్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్



ఎర్రుపాలెం డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి:ఆదివారం ఎర్రుపాలెం మండలం లోని కొత్తపాలెం గ్రామంలో కోటపాటి పాండురంగారావు కుమారుడు ఉదయ్, గాయత్రి లను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, బండారు నరసింహారావు,తల్లపురెడ్డి నాగిరెడ్డి, సర్పంచ్ మారాబత్తుల మోహన్ రావు, మాజీ సర్పంచ్ వాసంశెట్టి కోటేశ్వరరావు, ఇస్మాయిల్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి అనంత లోకాలకు వెళ్లిన షేక్ రహీమ్

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో ఉప్పరిగూడ గ్రామానికి చెందిన షేక్ రహీమ్ %బా/శీ% షేక్ బూదమ్ సాహెబ్, వయస్సు 53 సంవత్సరాలు, ప్రస్తుతం ఉప్పరిగూడ గ్రామంలో నిర్మాణం అవుతున్న శ్మశాన వాటిక లో నీళ్ళు కొట్టే పనులు చేస్తునాడు, అదే మాదిరిగా తేదీ. 11.12.2021 నాడు మద్యానం 3 గంటల సమయంలో శ్మశాన వాటిక లో నీళ్ళు కొట్టుటకు వెళ్తునని చెప్పి వెళ్ళి తిరిగి రాలేదని ఈ రోజు తేదీ 12.12.2021 నాడు ఉదయం 1030 గంటలకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాపు చేస్తుండగా, ఈదే రోజు మద్యానం 12:00 గంటలకు ఇబ్రహీంపట్నం చెరువులో పడి చనిపోయినాడని తెలియగా, వెంటనే అక్కడికి వెళ్ళి చూడగా మృతుడు చేపల కొరకై ఇబ్రహీంపట్నం చెరువులోకి వెళ్ళి, ప్రమాదవశాత్తూ ముళ్ళకంపాలో ఇరుక్కోని ఊపిరి ఆడక చనిపోయినట్లు తెలిసింది.

## కో ఆప్షన్ సభ్యుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



కాగజ్ నగర్ డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి :కాగజ్ నగర్ పట్టణ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ సుభాన్ సోదరుడు అబ్దుల్ జిలాని అనారోగ్యంతో ఆదివారం రోజు ఉదయం స్వర్గస్తులైనరు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఈ రోజు పట్టణంలోని వారి స్వగృహంలో భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కోనేరు కోనప్ప తో పాటు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందచేత



కోరుట్ల, డిసెంబర్ 12 (ప్రజా పాలన ప్రతినిధి ): మెట్పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మెట్పల్లి పట్టణ22 మరియు మెట్పల్లి మండలం 56 ఇబ్రహీంపట్నం మండలం49. మల్లాపూర్ మండలం49 మందికి కి మొత్తం 176 మంది లబ్ధిదారులకు 80 ఒక లక్షా నలభై ఐదు వేల రూపాయల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన నియోజకవర్గంగా పేరుందని అదేవిధంగా నియోజకవర్గం లో పేద ప్రజలకు పింఛన్లలో నియోజకవర్గం అత్యధికంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాణా వేణి సుజాత సత్యనారాయణ ,ఎంపీపీ భీమేశ్వరి,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగేష్,సర్పంచ్లు లింగంపెల్లి గంగాధర్ ,దొంతుల తుకారాం,సింగిల్విండో చైర్మన్ తీగల లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కే.నర్సయ్య,కుందేళ్ళ నర్సయ్య జగన్, రంగు రామాగౌడ్, ఎంపిటిసిలు వెంకటి, జీవన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామికి బోనాలు



యాదాద్రి డిసెంబర్ 12 వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో ఆదివారం శ్రీ కంఠమహేశ్వర సురమాంబ దేవికి అంగ రంగ వైభవంగా బోనాలు ఎల్లమ్మ ఉప్పలమ్మ,మైసమ్మ దేవతలకు దీప దూప నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి : ఎస్ ఐ తేజావత్ కవిత



బొనకల్, డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: పల్లెల్లో జరుగుతున్న దొంగతనాలు, ఘర్షణలను పూర్తిస్థాయిలో నియంత్రించాలంటే సీసీ కెమెరాలు తప్పనిసరి అని బోనకల్ ఎస్ ఐ తేజవత్ కవిత తెలిపారు. మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో సీసీ కెమెరాల ఉపయోగంపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కవిత మాట్లాడుతూ గ్రామాల్లో అనునిత్యం అనేక రకాల దొంగతనాలు, ఘర్షణలు,చైన్ స్నాచింగ్, వంటివి చోటుచేసుకుంటున్నాయని ఆమె అన్నారు. ఏటుకూరు శ్రీలక్ష్మి, ఇరవై వేల రూపాయలు,కనకపూడి ముత్తయ్య,దాడిపినేని పుల్లయ్య,వరికూటి కృపయ్య,కట్ల నాగేశ్వరరావు,కొచ్చర్ల కృష్ణయ్య,కట్ల ప్రసాద్,కేతినేని వెంకటేశ్వర్లు,లు 5000 రూపాయలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారెల్లి నరసమ్మ, ఉప సర్పంచ్ తాత లక్ష్మీనారాయణ,ఎంపీటీసీ మొక్కపాటి అప్పారావు,పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబెర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ ప్రక్రియను వేగవంతం చేయండి

**మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 12 డిసెంబర్ ప్రజాపాలన : కాంగ్రెస్ సభ్యత్వ ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ అన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా పైలట్ ప్రాజెక్ట్ కింద తెలంగాణలో ఆన్లైన్లో సభ్యత్వం నమోదు ప్రక్రియను చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా రెండ్రోజుల్లోనే తమ బూత్లలో 200 పైగా సభ్యత్వాలు నమోదు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను సన్మానించారు. ధారూర్ స్టేషన్ గ్రామానికి చెందిన విజయ్, ఎబ్బనూరు గ్రామానికి చెందిన భూపాల్ అంతారం గ్రామానికి చెందిన నరేంద్రను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి నాయకులు రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మార్గంలో మట్టి తరలిస్తున్న రియల్ వ్యాపారులు



బెల్లంపల్లి: డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయితీ పరిధి లో ఫోర్ –వే రహదారి కోసం మట్టి వెలికి తీయుటకు అనుమతులు పొందిన మొరం కాంట్రాక్టర్ స్థానిక రియల్టర్లతో కుమ్మక్కై ఫోర్ వే రోడ్డు మీద పోయాల్సిన మొరం మట్టిని అక్రమంగా ప్రైవేట్ వెంచర్ల లోకి తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు భూ కబ్జాదారులు రెవెన్యూ, నీటి పారుదల అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల స్థానిక చెరువు శిఖం భూమిని కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని, కబ్జా చేసిన భూముల్లో పల్లంగా ఉన్న చోట ఫోర్ వే లైన్ కు పోయాల్సిన మొరం మట్టిని ప్రైవేటు వెంచర్లకు తరలిస్తున్నారని వెంటనే ఫోర్ లైన్ అధికారులపై నిఘా పెట్టి ప్రభుత్వ మట్టిని ప్రైవేటు వెంచర్ల లోకి తరలిపోకుండా ప్రభుత్వ అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిఘా పెట్టి పర్యవేక్షించి ప్రభుత్వ భూముల్లో నుండి తీసే మరో మట్టిని ప్రైవేటు వెంచర్ల లోకి తరలిపోకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## నిత్య అన్నదాన సత్రాన్ని సందర్శించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే



బెల్లంపల్లి: డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న నిత్య అన్నదాన ప్రాంగణాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదివారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా నిత్య అన్నదాన కార్యక్రమం గురించి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దుర్గం చిన్నయ్యకు పూర్తి వివరాలను వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అంటే ఎంతో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకొని చేయడం తనకు తానే సాటి అని, ఆది చేయడం మరెవ్వరికీ సాధ్యం కాదని అన్నారు, ప్రతినిత్యం వందలాది మందికి అన్నం పెట్టి ఆదుకోవడం పూర్వ జన్మ సుకృతం అని పది కాలాల పాటు నియోజకవర్గ ప్రజలు ఆయనను గుర్తు చేసుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిన్నయ్యతో పాటు పలువురు తెరాస నాయకులు ,స్థానికులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం స్నేహభావం పెంపొందుతాయి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**




వికారాబాద్ బ్యూరో 12 డిసెంబర్ ప్రజాపాలన : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పరిఢవిల్లుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్ లో వికారాబాద్ డిస్టిక్ క్రికెట్ ( విడిసి) వ్యవస్థాపకులు విజేందర్, అస్లాం, గౌస్, అశ్విన్, శ్రీశైలం, నూలి విక్రమ్ పటేల్ లు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. విన్నర్ ఈస్ట్ జోన్, రన్నర్ సౌత్ జోన్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అస్లాం, బెస్ట్ బౌలర్ అజీజ్, బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ మతీన్, మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్ ఇబ్రాహీం, కోచ్ లు జగన్నాథ్ రెడ్డి, అస్లాం. క్రీడలు స్నేహపూర్వక భావాలను పెంపొందిస్తాయని క్రీడలతో మానసిక ఉల్లాసం మరియు ఉత్సాహం లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రతిభ దాగి ఉంటుందని, విద్యార్థి దశనుండే క్రీడారంగాన్ని ఎంచుకోవాలని, అప్పుడే ప్రతిభ బయటకు వస్తుందని అన్నారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేత జట్టులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఎంపీపీ చంద్రకళ, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపోద్దు: ట్రాఫిక్ సీఐ నరేష్ కుమార్



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్12, ప్రజాపాలన :మద్యం సేవించి వాహనాలు నడుపద్దని మంచిర్యాల ట్రాఫిక్ సీఐ నరేష్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 498 మందిని మంచిర్యాల కోర్టులో హాజరుపరచగా కోర్టు లో 9,096,.000 జరిమానాలు విధించిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన మనకు జరిగే నష్టం తో పాటు అవతలి వ్యక్తులకు కూడా ప్రమాదకరమని అన్నారు. మద్యం తాగడం వలన వాహన చోదకులు విచక్షణ కోల్పోతారని, డ్రైవింగ్ యందు విషక్షణ కోల్పోయి , వాహనం నియంత్రించలేని పరిస్థితి లో ప్రమాదాలకు గురైతారని అన్నారు.

## లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ నెంబర్ వన్: బెల్లంపల్లి ఏసీపి ఎడ్ల మహేష్



బెల్లంపల్లి: డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: రామగుండం పోలీస్ కమిషనరేట్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన లోక్ అదాలత్ లో రాజీ మార్గంలో రెండు వందలకు పైగా కేసులు పరిష్కారమై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బెల్లంపల్లి సబ్ డివిజన్ మొదటి స్థానంలో ఉందని బెల్లంపల్లి ఏసీపి ఎడ్ల మహేష్ అన్నారు.ఆదివారం నాడు ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలోకేసుల పేరుతో సంవత్సరాలపాటు కోర్టుల చుట్టూ తిరిగే కక్షిదారుల పాలిట లోక్అదాలత్ వరంలా మారిందని క్రిమినల్ కేసులతోపాటు ప్రీ, లిటిగేషన్ కేసుల్లోనూ ఇరువర్గాలకు రాజీ కుదిర్చి శాశ్వత పరిష్కారాన్ని చూపెడుతున్నదని అన్నారు. చిన్నపాటి గొడవల నుంచి ఆర్థిక లావాదేవీలు, భూవివాదాలు, అత్తింటి వేధింపులు, మనోవర్తి, చట్టరీత్యా రాజీకి అర్హత కలిగిన కేసుల్లో పైసా ఖర్చు లేకుండా ఇరువర్గాలకు న్యాయం జరిగేలా కోర్టు ఇచ్చిన అవకాశాన్ని బాధితులకు పోలీసులు వివరించి పరిష్కార మార్గాలను సూచించారని,శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో బెల్లంపల్లి డివిజన్ మొదటి స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసులు, పోలీసు అధికారులు, ప్రత్యేక చొరవ తీసుకుని డివిజన్లోనీ పోలీసులు, పోలీసు అధికారులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ని ప్రజలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారనీ. ప్రజలు లోక్ అదాలత్ ను ఉపయోగించుకుని కేసులు రాజీ అయ్యేలా చూశారని ఆచొరవఫలితంగానే ఇంత పెద్దఎత్తున కేసులు రాజీ అయ్యాయనీ అన్నారు. ఇందులో ఐ పి సి కేసులు 152,డి డి కేసులు 181, ఈ పిటి కేసులు1758, మొత్తం 2091, కేసులు పరిష్కరింప బడ్డాయని ఆయన తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



మేడిపల్లి, డిసెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతగానో దోహదపడతాయని కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ రావు, మల్కాజ్గిరీ డీసీపీ రక్షిత మూర్తి పేర్కొన్నారు. మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ రావు, మల్కాజ్గిరీ డీసీపీ రక్షిత మూర్తి పాల్గొని ప్రారంభించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో వైద్య పరీక్షలు నిర్వహించుకున్న ప్రతి ఒక్కరికీ తమ కిమ్స్ హాస్పటల్ లో 50 శాతం రాయితీ ఇస్తామని కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ భాస్కర్ రావు. డీసీపీ రక్షిత మూర్తి మాట్లాడుతూఇలాంటి ఉచిత వైద్య శిబిరాలలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని అలాగే కోవిడ్ నిబంధనలు పాటిస్తూ వ్యక్తిగత దూరాన్ని అలాగే మాస్క్ లను ధరించాలని అన్నారు. ఇలాంటి మెడికల్ క్యాంప్ నిర్వహించి మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డిని అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 350 మంది వారికి సంబంధించిన వ్యాధులను చూయింకోన్నారు. కండ్ల పరీక్షలతోపాటు అద్దాలను, మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల శివా రెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, బై. కరిపీ సంతోష్, మేకల భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజలక్ష్మి ,పుప్పల వెంకటేష్, సంజయ్ జైన్, తవిడబోయిన గిరిబాబు సుధాకర్ శెట్టి, డాక్టర్ కులకర్ణి వారి సిబ్బంది పాల్గొన్నారు.



## కొడిమ్యాల పద్మశాలి యువజన సంఘం ఎన్నికలు

కొడిమ్యాల, డిసెంబర్ 12 (ప్రజా పాలన ప్రతినిధి): కొడిమ్యాల పద్మశాలి సంగంలో ఓటింగ్ పద్దతిలో జరిగిన యువజన సంఘం ఎన్నికల్లో అధ్యక్షులు గా బోగ.రాకేష్ నేత విజయం సాధించారు ప్రధాన కార్యదర్శిగా వీరబత్తిని.రాజు ,కోశాధికారి గా అంకం.మహేందర్ ఉపాధ్యక్షుడు గా కొండ.అనిల్,ఉప కార్యదర్శి గా అయిట్ల. రమేష్ ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో పద్మశాలి సంఘ అధ్యక్షులు చెన్న. దేవేందర్ మరియు మాజీ యువజన అధ్యక్షులు మార్గం.చిరంజీవి,కట్టెకొల.రాజు,గాలిపెల్లి.రాజు మరియు కుల సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ఘనంగా బంజారా కాలనీ మరియు యాదవ బజార్ అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం




మధిర డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలోస్థానిక బంజారా కాలనీ లో అయ్యప్పలు ఇరముడి కార్యక్రమం శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం నందు శ్రీనివాస అనంతచార్యులుగారిచే ఇరముడి కార్యక్రమం నిర్వహించి ఇరుముడి కార్యక్రమానికి ప్రజలు భక్తులు బాగా తరలివెళ్లారు ఈ కార్యక్రమం చూసి తిలకించి స్వామి కృపకు పాత్రులయ్యారు తెలిపారు గోపి స్వామి ఆధ్వర్యంలో లో స్వామి అయ్యప్ప లోశబరిమల ప్రయాణం కు బయలుదేరడం జరిగినది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదానం చేశారుఈ కార్యక్రమంలో అయ్యప్పలు ,అయ్యప్ప భక్తులు పాల్గొనడం జరిగింది.

## మల్లేశ్వరరావు కుమార్తె ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



ఎర్రుపాలెం డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన మల్లేశ్వరరావు కుమార్తె ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వధూవు ను దీవించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, నాయకులు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ లు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంక కొండయ్య ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణి



మధిరడిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్టణంలో ప్రముఖ సామజిక సేవకుడు లంకా కొండయ్య నివాసం ఆజాద్ రోడ్ నందుమధిర మండలం అల్లినగరం గ్రామ నివాసులు కమ్మజనసంఘం సభ్యులు శ్రీ వట్టికొండ రేణుకా రఘురామ్ దంపతులు రఘురాం అత్త వట్టికొండ గిరిజ పేరు మీదగా నిరు పేద మహిళాల వృద్ధులకు చీరలు పంపిణి చేసినారు. ఈ చీరలను సేవా వికాసం డైరెక్టర్ పమ్మి రాజు గీత పార్థసారథి మరియు వట్టికొండ రేణుక లంకా కొండయ్య చేతులు మీదుగా పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మానవ సేవే మాధవ సేవ గా భావించి కడుపేదలను ఆదుకోవటం ప్రతి ఒక్కరి ధర్మం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా అవంతి, గోపి, సాయి, అంజి వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## గోవింద పురం ఏ గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



బోనకల్ ,డిసెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామం లో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ దార సురేష్ గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ క్లినీంగ్ చేయడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ బాగం శ్రీను వాసరావు మాట్లాడుతూ గ్రామం లో ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మరియు స్కూల్ ను శుభ్రపరిచడం వాటర్ ట్యాంక్ క్లినీంగ్ చేయడం గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆదివారం అని శెలవు తీసుకోకుండా వచ్చి పని చేయడం జరిగింది. గ్రామ పంచాయితీ కార్యదర్శి హిమబిందు వర్కర్ కు దార సురేష్ మరియు రాములు కి అభినందనలు తెలియజేశారు.

